PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 140 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 18 మే 2024




బూటకపు ఎన్‌కౌంటర్లపై ప్రభుత్వాలను హెచ్చరిస్తూ మావోల లేఖ

త్వరలో గ్రూప్ - 4 ఎంపిక జాబితా

2లో



# నేడు రేవంత్ కేబినెట్ భేటీ...

## ■ రుణమాఫీపై మంత్రులతో సమీక్ష

**హైదరాబాద్, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర కేబినేట్ సమావేశం రేపు(శనివారం) జరుగనుంది. రాష్ట్ర పునర్విభజన జరిగి పదేండ్లు పూర్తి కానుండటంతో పునర్విభజన చట్టానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్నవి, తెలంగాణ, ఏపీ మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై కేబినేట్? లో చర్చించనున్నారు. . విభజన చట్టంలోని హెడ్ క్వార్టర్స్ అనే పదానికి రెండు రాష్ట్రాలు భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. కేవలం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని మాత్రమే హెడ్ క్వార్టర్స్‌గా పరిగణించాలని తెలంగాణ అంటుండగా.. హైదరాబాద్?లోని సదరు కార్పొరేషన్ అన్ని కార్యాలయాలు, భవనాలను హెడ్ క్వార్టర్స్‌గా పరిగణించాలని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది. ఈ వివాదాన్ని ముగించేందుకు కేంద్ర ప్రభుత్వం హెడ్ క్వార్టర్స్ అన్న పదానికి స్పష్టతనిస్తూ తెలంగాణ వాదనను సమర్థించగా, ఏపీ దీన్ని అంగీకరించలేదు. ఇలా రెండు రాష్ట్రాల మధ్య వివిధ అంశాలకు సంబంధించి భిన్నమైన అభిప్రాయాలు ఉండడంతో అవి అపరిష్కృతంగానే ఉండిపోయాయి. వీటిపైనే శనివారం జరగనున్న భేటీలో చర్చించనున్నారు.

### రుణమాఫీపై సమీక్ష

ఆగస్ట్ 15లోపు రైతుల రుణమాఫీ చేసి తీరాలని ముఖ్యమంత్రి ఇప్పటికే అధికారులను ఆదేశించారు.

వివరాలు 2లో

# టీఎస్ ఇక టీజీ..

- తెలంగాణ సంక్షిప్త పదాన్ని టీజీగా మారుస్తూ ఉత్తర్వులు జారీ



**హైదరాబాద్, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సంక్షిప్త పదాన్ని టీఎస్ బదులుగా టీజీగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జీవోలు, నోటిఫికేషన్లు, నివేదికలు, లెటర్ హెడ్‌లలో టీజీగానే ఉండాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలు, సంస్థలు, అటానమస్ విభాగాలన్నీ ఇదే పాటించాలని ఆదేశాలు జారీ చేశారు.

# తెలంగాణలో యుద్ధం మిగిలే ఉన్నది..

- భూమి పుత్రుడు పుస్తకం ఆవిష్కరణలో కేసీఆర్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని, రాష్ట్రంలో యుద్ధం ఇంకా మిగిలి ఉందని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఉద్యమ శక్తులను మరోసారి పునరేకీకరణ చేసి కార్యక్షేత్రానికి రూపకల్పన చేస్తున్నట్టు చెప్పారు.రాజకీయ, సామాజిక అంశాల్లో వచ్చిన మార్పులు, రాష్ట్ర ప్రగతి తదితర అంశాలపై తెలంగాణ ఉద్యమకారుడు గోసుల శ్రీనివాస్‌యాదవ్ ఎడిటోరియల్ వ్యాసాలతో రూపకల్పన చేసిన 'సన్ ఆఫ్ ద సాయిల్' (భూమిపుత్రుడు) పుస్తకాన్ని కేసీఆర్ శుక్రవారం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత గోసుల శ్రీనివాస్ యాదవ్‌ను కేసీఆర్ ప్రత్యేకంగా అభినందించారు.

వివరాలు 2లో



# హ్యాట్రిక్ కొట్టబోతున్నాం: ప్రధాని మోడీ

**ఉత్తరప్రదేశ్, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్నికల్లో దేశం కోసం పనిచేసే ఎన్డీఏ, దేశంలో అస్థిరతను పెంచే ఇండియా కూటమి మధ్య పోరు జరుగుతోందని ప్రధాని మోడీ అన్నారు. దేశ ప్రజలు బీజేపీవైపే ఉన్నారని.. ఎన్డీఏ విజయం ఖాయమని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాన మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. . మా ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టబోతుందన్నారు. గెలిచినత పేదల కోసం ఎన్నో నిర్ణయాలు తీసుకోబోతున్నామని చెప్పారు. మీ ఓటు వల్లే రామమందిరం నిర్మాణం జరిగిందన్నారు. బలమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం వల్లే రామమందిరం సాధ్యమైందని ప్రధాని అన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే.. వాళ్లు మోడీని తిట్టడమే పనిగా పెట్టుకుంటారన్నారు. తిట్టడం కోసం మనం ఎరినైనా ఎన్నుకుంటామా?.. అలాంటి వాళ్ల వల్ల పనులు జరుగుతాయా?.. మనకు పనులు చేసే వ్యక్తి కావాలని మోడీ అన్నారు.హైదరాబాద్ ఎల్లారెడ్డిగూడలో దారుణం జరిగింది. ప్రియుడి మోజులో కట్టుకున్న భార్తను సుఫారీ ఇచ్చి హత్యచేయించింది ఓ భార్య. గుండెపోటుతో మరణించాడని ఎవ్వరికీ అనుమానం రాకుండా దహనసంస్కారాలు కూడా చేసింది.ఈ ఘటన జరిగిన మూడు నెలల తర్వాత నిందితుడు లొంగిపోవడంతో అసలు విషయం బయటపడింది.మధురానగర్ పోలీసులు వెల్లడించిన

వివరాలు 2లో

# కిషన్ రెడ్డికి విజయశాంతి సముచిత సమాధానం



**హైదరాబాద్, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర మంత్రి, బిజెపి తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి "తెలంగాణలో ఇక బిఆర్ఎస్ పార్టీ ఉండదు" అని ఎక్స్ మీడియాలో పేర్కొనడాన్ని నటి, కాంగ్రెస్ నాయకురాలు విజయశాంతి ఖండించారు. కిషన్ రెడ్డికి దక్షిణాది పోకడ తెలియదని పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాల సహజ విధానం.. కరుణానిధి, ఎంజిఆర్, రామకృష్ణ హెగ్డే, జయలలిత నుంచి నేటి బిఆర్ఎస్, వైసిపి వరకు అని చెప్పుకొచ్చారు.దక్షిణాది స్వీయ గౌరవ భావాన్ని కాంగ్రెస్ అర్థం చేసుకున్నట్లు, బిజెపి ఆలోచించడం లేదన్నది బహుశా కిషన్ రెడ్డి భావం' కావొచ్చని విజయశాంతి 'ఎక్స్'(ట్విట్టర్)లో పేర్కొన్నారు. క్రమంగా బిఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయమని కిషన్ రెడ్డి అనడాన్ని విజయశాంతి తీవ్రంగా ఖండించారు. దక్షిణాది విధానాన్ని కిషన్ రెడ్డి సరిగ్గా అర్థం చేసుకోవాలన్నారు. ఉత్తరాది మనస్తత్వం ఇక్కడ చెల్లదని చెప్పకనే చెప్పారు.

# జైల్లో కవిత మానసికంగా బలంగా ఉన్నారు: బాల్క సుమన్



**హైదరాబాద్/న్యూఢిల్లీ,మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సే కవితను ఈరోజు ఆ పార్టీ నేతలు బాల్కసుమన్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కలిశారు. కవితతో ములాఖత్ అయిన తర్వాత ఆయన మీడియాతో బాల్క సుమన్ మాట్లాడుతూ విపక్ష నాయకులను అణిచివేయాలనే ఆలోచనలో భాగంగానే కవితని అన్యాయంగా మద్యం పాలసీ కేసులో ఇరికించారని అన్నారు.బీఆర్ఎస్ పార్టీపై బీజేపీ ఎన్ని కేసులు పెట్టినా.. తలవంచకుండా పోరాటం చేస్తామన్నారు. కవిత మానసికంగా బలంగా ఉన్నారన్నారు. న్యాయస్థానాలపై తమకు నమ్మకం ఉందన్నారు. న్యాయం జరుగుతుందనే ఆశాభావంతో కవిత ఉన్నట్లు చెప్పారు. బీజేపీకి ఎవరు ఎదురు ఉండకూడదనే ప్రతిపక్ష పార్టీలను భయభ్రాంతులకు గురి చేస్తోందన్నారు. ఢిల్లీ లిక్కర్ కేసు ఒక కేసే కాదు.. అదొక పాలసీ మాత్రమే అన్నారు.మద్యం పాలసీ కేసును బూచిగా చూపించి తెలంగాణలో బీఆర్ఎస్, ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీని దెబ్బతీసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి కేసులతో ప్రతిపక్షాలను భయభ్రా ంతులకు గురి చేయొచ్చనే భ్రమలో బీజేపీ నేతలు ఉన్నారని కానీ భయపడే ప్రసక్తే లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఘోరంగా దెబ్బతినడం ఖాయమన్నారు. బీజేపీ 220 సీట్లు కూడా దాటదని జోస్యం చెప్పారు. ఢిల్లీలో వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే అన్నారు.

# 'నా కుమారుడ్ని మీకు అప్పగిస్తున్నా'..

- రాయ్‌బరేలీ ఎన్నికల ప్రచారంలో సోనియా గాంధీ
- మోడీతో ఏది చెప్పించాలన్న చెప్పిస్తాను: రాహుల్ గాంధీ




# కేఏ పాల్‌పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

**హైదరాబాద్, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్‌పై చీటింగ్ కేసు నమోదయ్యింది. ఎల్బీనగర్ ఎమ్మెల్సీ సీటు తనకు ఇస్తానని మోసం చేశాడని హైదరాబాద్‌లోని జిల్లెల్లగూడకు చెందిన కిరణ్‌కుమార్ అనే వ్యక్తి పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేఏ పాల్‌పై కేసు నమోదు చేశారు.గత ఏడాది జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ పలు నియోజకవర్గాల్లో పోటీ చేసింది. ఆ సమయంలో ఎల్బీనగర్ సీటు కోసం జిల్లెల్లగూడకు చెందిన కిరణ్‌కుమార్ ప్రయత్నించాడు. ఈ క్రమంలో తాను కేఏ పాల్‌ను కలవగా.. ఎల్బీ నగర్ సీటు కోసం రూ.50 లక్షలు అడిగాడని కిరణ్‌కుమార్ చెప్పాడు. ఈ డబ్బుల్లో 30 లక్షలను ఆన్‌లైన్‌లో చెల్లించానని.. మిగతా 20 లక్షలను పలు దఫాల్లో చెల్లించానని పేర్కొన్నాడు. అయినప్పటికీ తనకు టికెట్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ క్రమంలోనే పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేఏ పాల్‌పై ఫిర్యాదు చేయగా.. పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేసుకున్నారు.



## తెలంగాణలో యుద్ధం మిగిలే ఉన్నది..

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ మలి దశ ఉద్యమంలో, తెలంగాణ ప్రగతిని సాధారణ శైలిలో, ప్రజలకు అర్థమయ్యేలా వివరించారని ప్రశంసించారు. త్వరలో ఉద్యమ రచయితలతో ఒక సమావేశం పెట్టుకుందామని, రచయితలకు అన్ని విధాలుగా తోడుగా ఉంటానని, రచయితలు ప్రజల పక్షాన ఉండాలని కేసీఆర్ ఈ సందర్భంగా సూచించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో భావ వ్యాప్తితో ఉద్యమం ఉధృతమైందని గుర్తు చేస్తూ మరోసారి కవులు, కళాకారులు ఏకం కావలసిన అవసరాన్ని గుర్తు చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ఇప్పటికి కాంగ్రెస్ సర్కారు తిరోగమన దిశగా ఆలోచించడాన్ని కేసీఆర్ తప్పుబట్టారు. కర్షకులు, కార్మికులు, నిరుద్యోగులు వివిధ వర్గాలు కాంగ్రెస్ పాలనలో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల తెలంగాణలో ప్రజలకు చిన్న ఇబ్బంది కలగకుండా పరిపాలన చేశామని ఈ సందర్భంగా కేసీఆర్ తన పాలన మజిలీలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, బాలమల్లు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## హ్యాట్రిక్ కొట్టబోతున్నాం: ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

వివరాల ప్రకారం.. ఎహైదరాబాద్ లోని ఎల్లారెడ్డి గూడలో జయప్రకాశనగర్ లోని శిఖర అపార్ట్ మెంట్ లో నివాసం ఉండే సీసీ కెమెరా టెక్నీషియన్ విజయ్ కుమార్(40)కు భార్య శ్రీలక్ష్మి (33), ఇద్దరు మగ పిల్లలు (9, 8 ఏండ్లు) ఉన్నారు. కొంత కాలంగా బోరబండకు చెందిన రాజేశ్ (30)తో శ్రీలక్ష్మి వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తోంది. వీళ్ల బంధానికి తన భర్త అడ్డుగా ఉన్నాడని భావించిన శ్రీలక్ష్మి ప్రియుడితో కలిసి మర్డర్ కు ప్లాన్ చేసింది. భర్త పేరు మీద మేడ్చల్, ఎల్లారెడ్డిగూడలో సొంత ఇండ్లు ఉన్నాయి. భర్తను హత్య చేయించి ఎంజాయ్ చేద్దాం అనుకుంది. ఎల్లారెడ్డిగూడలో ఉంటున్న ఇల్లు వాస్తు బాగో లేదని చెప్పి శిఖర అపార్టమెంట్ కు మకాం మార్పించి మర్డర్ కు ప్లాన్ చేసింది.

## త్వరలో గ్రూప్ - 4 ఎంపిక జాబితా

**హైదరాబాద్, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్రంలో గ్రూప్ 4 ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేయడంపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ దృష్టి సారించింది. 8,180 గ్రూప్- 4 ఉద్యోగాల భర్తీకి గతేడాది జులై ఒకటో తేదీన గ్రూప్ -4 రాతపరీక్ష నిర్వహించి, ఈ ఏడాది ఫిబ్రవరి 9న మెరిట్ జాబితాను కమిషన్ ప్రకటించిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో త్వరలోనే గ్రూప్-4 ఉద్యోగాల భర్తీకి సంబంధించి ధృవపత్రాల పరిశీలన నిర్వహించనున్నట్లు టిఎస్‌పిఎస్‌సి వెల్లడించింది. జనరల్ అభ్యర్థులను 1:3 నిష్పత్తిలో, పిడబ్ల్యూడి అభ్యర్థులను 1:5 నిష్పత్తిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు పిలవనున్నారు.కమ్యూనిటీ, నాన్ క్రిమి లేయర్(బిసిలకు), బిడబ్ల్యూడి సర్టిఫికెట్స్, స్టడీ లేదా రెసిడెన్స్ సర్టిఫికెట్స్(ఒకటో తరగతి నుంచి 7వ తరగతి వరకు),ఇతర రిజర్వేషన్లు కలిగి ఉన్న అభ్యర్థులు ఆయా సర్టిఫికెట్లు, వయోపరిమితి సడలింపుకు సంబంధించిన పత్రాలు, విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని కమిషన్ సూచించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ సమయంలో అవసరమైన సర్టిఫికెట్లు సమర్పించనిపక్షంలో ఆ అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోబోమని టిఎస్‌పిఎస్‌సి స్పష్టం చేసింది.

## ఖరీఫ్ సీజన్ వచ్చేస్తోంది!

**- నాణ్యత అంటూ నకిలీ బెడద**

**- విత్తనాల ఎంపికలో జాగ్రత్త**

**పరకాల, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** నైరుతి రుతుపవనాలు ముందస్తుగానే రానున్నాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు సేద్యానికి సన్నద్ధమవుతున్నారు. ఈ మేరకు పంట భూముల్లో దుక్కులు దున్నే పనులకు శ్రీకారం చుట్టనున్నారు. అయితే ఇదే అదనుగా కొందరు దళారులు తమ కంపెనీకి చెందిన విత్తనాలు నాణ్య మైనవని నమ్మించి అంటగట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గతంలో ఒక కంపెనీకి చెందిన పత్తి విత్తనాలను కొందరు పరకాల ప్రాంతా రైతులు విత్తగా ఏపుగా పెరిగినప్పటికీ పూత, కాత, లేకుండా పోయాయని అప్పట్లో రైతులు గుండెలు బాదుకున్నారు. అలాగే మొక్కజొన్న విత్తనాలలో కూడా నకిలీవి అంటగట్టడంతో పీచు మాత్రమే పెరిగి గింజ రానీ నాసిరకం విత్తనాలతో రైతులు మోసపోయారు. కాగా ఖరీఫ్ సీజన్ సేద్యపు పనులకు ముందస్తుగానే సన్నద్ధ మవుతున్న రైతులు విత్తనాల ఎంపిక పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నేడు రేవంత్ కేబినెట్ భేటీ...

(మొదటి పేజీ తరువాయి)

అందుకు సంబంధించిన నిధుల సమీకరణపై చర్చించనున్నారు. ధాన్యం కొనుగోళ్ల పురోగతిని సమీక్షించి, వచ్చే ఖరీఫ్ పంటల ప్రణాళికపై చర్చ జరుగనుంది. రాష్ట్ర ఆదాయం పెంచుకునే దిశగా వనరుల సమీకరణ, ఆదాయ పెంపు ప్రత్యామ్నాయాలపై కేబినెట్‌లో చర్చిస్తారు.

### మేడిగడ్డ నివేదికపై చర్చ

కుంగిపోయిన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల రిపేర్లకు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇటీవలే మధ్యంతర నివేదికను సమర్పించింది. నివేదికలోని సిఫారసులు, తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. జూన్ నుంచి కొత్త విద్యా సంవత్సరం ఆరంభమవుతుంది. స్కూల్, కాలేజీల ప్రారంభానికి ముందే అవసరమైన సన్నాహక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. విద్యార్థుల నమోదు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ల పంపిణీ తదితర అంశాలను చర్చించనున్నారు.

### ఇరిగేషన్ అధికారులతో సమీక్ష

కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ బ్యారేజీపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథార్టీ (ఎన్‌డీఎస్‌ఏ) ఇచ్చిన నివేదికపై ఆ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించనున్నారు. వర్షాకాలంలో బ్యారేజీకి మరింత నష్టం వాటిల్లకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన అధికారులతో చర్చించనున్నారు. ఇప్పటికే ఎన్‌డీఎస్‌ఏ చేసిన సిఫార్సులు, ఇప్పటివరకు నీటిపారుదల శాఖ తీసుకొన్న చర్యలు, వర్షా కాలంలోగా చేయాల్సిన పనులపై సమీక్షించనున్నట్లు సమాచారం.మరోవైపు నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా ఈరోజు ఇంజినీర్ ఇన్ చీఫ్‌లు, కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్లతో సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఎన్‌డీఎస్‌ఏ సూచనలను అమలు చేయడం, బ్యారేజీ మరమ్మతులకు అయ్యే వ్యయాన్ని ఒప్పందం ప్రకారం గుత్తేదారు భరించడం, దీనికి గుత్తేదారు అంగీకరించకపోతే ఏం చేయాలనే దానిపై సమగ్రంగా చర్చించనున్నట్లు సమాచారం. మరమ్మతులు చేసినా వరద స్వభావాన్ని బట్టి బ్యారేజీకి నష్టం వాటిల్లదని చెప్పలేమని ఎన్‌డీఎస్‌ఏ పేర్కొన్న నేపథ్యంలో అన్ని అంశాలను కూలంకషంగా చర్చించి కొన్ని నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం. ఈ సమీక్ష వివరాలను రేవంత్ కు ఆయన వివరించనున్నారు.

# 'నా కుమారుడ్ని మీకు అప్పగిస్తున్నా'..

**- రాయ్‌బరేలీ ఎన్నికల ప్రచారంలో సోనియా గాంధీ**

**- మోడీతో ఏది చెప్పించాలన్న చెప్పిస్తాను: రాహుల్ గాంధీ**



**రాయబరేలి,మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):**కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇటు కేరళలోని వాయ్ నాడ్ నుంచి, అటు రాయబరేలి నుంచి పోటీచేస్తున్న సంగతి తెలిసిందే. కాగా ఆయన రాయబరేలిలో ప్రచారం చేస్తూ " నేను ప్రధాని నరేంద్ర మోడీ తో ఏదైనా చెప్పించగలను. నరేంద్ర మోడీ అంబానీ, అదానీ పేర్లను ఎత్తనే ఎత్తరని నేనన్నప్పుడు ఆయన రెండు రోజులు తర్వాత అదానీ, అంబానీ ల పేర్లను ఎత్తారు. ఆ తర్వాత నేను బ్యాంకు ఖాతాలో డబ్బు టకాటక్ వేస్తానని చెప్పాను. నరేంద్ర మోడీ తర్వాత 'టకాటక్' అని తన ప్రసంగంలో ప్రస్తావించారు. ప్రధాని నరేంద్ర మోడీ నుంచి ఏమి చెప్పించాలనుకుంటున్నారో నాకు చెప్పండి. నేను రెండు నిమిషాలలో చెప్పిస్తాను. అలాగే ఆయనతో ఏమి చెప్పించకూడదనుకుంటున్నారో అది కూడా చెప్పండి. దానిని కూడా నేను ఆయన చేత చేపిస్తాను" అన్నారు." మోడీ ఓటమిని అంగీకరిస్తున్నారు. జూన్ 4 తర్వాత మోడీ ప్రధానిగా ఉండబోరని నేను రాసిస్తాను" అని రాహుల్ గాంధీ అన్నారు.రాయ్ బరేలి లోక్ సభ ప్రచార సభ ర్యాలీలో సోనియా గాంధీ ప్రసంగించారు. ఆ సందర్భంగా సమాజ్ వాదీ పార్టీ నాయకుడు అఖిలేశ్ యాదవ్ కూడ ఉన్నారు. సోనియా గాంధీ తన ప్రసంగంలో 20 ఏళ్లుగా రాయ్ బరేలి ఎంపీగా సేవలందించేందుకు సహకరించినందుకు ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ఆమె రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికయ్యారు.సోనియా గాంధీ తన ప్రసంగంలో " ఇది నా జీవితంలో పెద్ద ఆస్తి. మీకు గౌరవపూర్వకంగా నేను శిరస్సు వంచుతున్నాను. రాయ్ బరేలి నా కుటుంబం, అమేథి నా ఇల్లు. ఈ రెండు స్థానాలలోని ప్రజలతో నాకు సంబంధం ఉంది. ఈ సంబంధం పవిత్ర గంగమ్మ వంటిది. రాయ్ బరేలిలో ఇందిరా గాంధీకి ఓ ప్రత్యేక స్థానం ఉంది. నేను ఇందిరమ్మ బాటలో నా పిల్లలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను పెంచాను. రాయ్ బరేలి నాకు అందరినీ గౌరవించమని నేర్పింది. బలహీనులను రక్షించమంది. న్యాయం కోసం పోరాడమంది" అంటూ సోనియా ప్రసంగించారు. " నేను నా కుమారుడు రాహుల్ గాంధీని మీకు అప్పజెప్పుతున్నాను. అతడు మిమ్మల్ని నిరాశ పరచడు" అన్నారు.

# ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు వెంటనే తరలించాలి : సీఎస్ శాంతికుమారి

**హైదరాబాద్,మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లాల కలెక్టర్లకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు.వర్షంలో తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టడానికి కొంత మంది జిల్లాల కలెక్టర్లు తీసుకున్న చర్యలను సీఎస్ అభినందించారు. ఇదే విధానాన్ని అనుకరించి రాష్ట్ర వ్యాప్తంగా రైతులు నష్టపోకుండా ఉండేలా అన్ని జిల్లాల కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలు పున:ప్రారంభమయ్యే తేదీ జూన్ 12 లోగా అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.పాఠశాలలు తెరిచే రోజున ప్రతి విద్యార్థికి నోట్‌బుక్‌లు, పాఠ్యపుస్తకాలు, ఒక జత స్కూల్ యూనిఫాం అందేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్నపాటి మరమ్మతు పనులు, విద్యుద్దీకరణ, మరుగుదొడ్లు, త్రాగునీరు, పెయింటింగ్, ఫర్నీచర్ పనులు నాణ్యతగా జరిగేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బి వెంకటేశం, పంచాయత్ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పౌర సరఫరాల శాఖ కమిషనర్



డిఎస్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే డెంగ్యూ నివారణ

**- అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ రమేష్**

**మేడ్చల్ -మల్కాజ్గిరి, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరిసరాల పరిశుభ్రత తోనే డెంగ్యూ వ్యాధి నివారించవచ్చని కాప్రా సర్కిల్ అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ డి. రమేష్ ప్రపంచ డెంగ్యూ రోజును మే 16 ఉద్దేశించి అన్నారు. ప్రపంచ డెంగ్యూ రోజును పురస్కరించుకొని కాప్రా సర్కిల్ పరిధిలోని మల్లాపూర్ డివిజన్ లోని సూర్య నగర్ ప్రధాన రహదారుల గుండా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రతిజ్ఞ నినాదాలు చేస్తూ ప్రపంచ డెంగ్యూ రోజు ప్రతిజ్ఞ కార్యక్రమంలో భాగంగా నేను నా ఇంటి వారందరితో కలసి,ఇంటిలో,ఇంటి పరిసరాల పరిశుభ్రతకు నీరు నిల్వ ఉండకుండా జాగ్రతలు తీసుకుంటానని, దోమలు వ్యాధిని అరి కట్టడ మే కాకుండా, మలేరియా, డెంగ్యూ, చికున్గున్యా, తదితర వ్యాధుల నుండి నన్ను నేను దోమ కాటు నుండి రక్షించు కొనుటకు అవసరమైన చర్యలన్నీ తీసుకొంటున్నానని సమాజంతో మమేకమై డెంగ్యూ వ్యాధి నియంత్రి కు కృషి చేస్తామని ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అప్పర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మేడ్చల్ వైద్య అధికారి మాధవి,జిఎన్ ఎంఎస్, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు, మల్లాపూర్ డివిజన్ ఎంటమాలజీ సూపర్ వైజర్ కనకరాజు, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కవిత బెయిల్ విషయంలో కీలక పరిణామం..

**- సీబీఐకి ఢిల్లీ హైకోర్టు నోటీసులు...**

**హైదరాబాద్,మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ కేసులో అరెస్టయి ప్రస్తుతం జ్యూడీషియల్ కస్టడీలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. కవిత వేసిన పిటిషన్ మీద.. ఢిల్లీ హైకోర్టు నేడు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే సీబీఐకి ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అనంతరం.. కవిత బెయిల్ పిటిషన్ విచారణను మే 24వ తేదీకి వాయిదా వేసింది

### కల్వకుంట్ల కవిత బెయిల్ పిటిషన్

ఇదిలా ఉంటే.. కవిత జ్యుడీషియల్ కస్టడీని ఈడీ ప్రత్యేక న్యాయస్థానం పొడిగించిన విషయం తెలిసిందే. ఈ నెల 20 వరకు ఈడీ జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ రౌస్ ఎవెన్యూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను ఈడీ ప్రత్యేక న్యాయస్థానం కొట్టేసింది. కవితకు బెయిల్ ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరించింది. దీంతో.. కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. కాగా.. ఇక్కడ కూడా కవితకు నిరాశే ఎదురవటం గమనార్హం. ఇదే సమయంలో.. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరైంది.ఇదిలా ఉంటే.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన కవిత.. సుమారు 46 రోజులుగా తీహార్ జైల్లోనే ఉన్నారు. కోర్టు అనుమతితో పలు పుస్తకాలను చదువుతూ... ధ్యానం, ఆధ్యాత్మిక చింతనలో గడుపుతున్నారు. అప్పుడప్పుడు కుటుంబ సభ్యులతోనూ ములాఖాత్ అవుతున్నారు.



# ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలి

**- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**



**భూపాలపల్లి, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):**జిల్లాలో ఇంటర్మీడియట్ సప్లి మెంటరీ పరీక్షలు ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించడానికి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై శు క్రవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో విద్యా, రెవిన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, సమాచార, మున్సిపల్, విద్యుత్, వైద్య, రవాణా, పోస్టల్, ఆర్టీసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధేశించిన షెడ్యూలు ప్రకారం ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించుటకు కట్టుదిటమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో మే 24వ తేదీ నుండి జూన్ 03వ తేదీ వరకు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఉదయం 9 గంటల నుండి మధ్యహం12 గంటల వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు, మధ్యాహ్నం2.30 గంటల నుండి సాయంత్రం 5.30 వరకు రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు జరుగుతాయని అన్నారు. విద్యార్థులు పరీక్షా సమయానికి అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా 05 సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, మొదటి సంవత్సరం విద్యార్థులు 1015 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 426 మంది మొత్తం 1441మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రధమ, ద్వితీయ సంవత్సరం సప్లమెంటరీ పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు. జూన్ 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు.పరీక్షల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ద వహించాలని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్దులు పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరుకునేందుకు రూట్లు వారిగా అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.రవాణా సౌకర్యాలు సరిగా లేని పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సరైన సమయంలో చేరుకునే విధంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్ ప్యాకేట్స్, అత్యవసర మందులను సిద్ధంగా ఉంచాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాలలో సురక్షిత త్రాగు నీరు ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఫ్యాన్లు, లైట్లు, వెలుతురు సక్రమంగా వుండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గాలి, వెలుతురు సక్రమంగా వుండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రశ్న పత్రాలు తరలింపులో ఎస్కార్ట్ వాహనం ఏర్పాటు చేయాలని చెప్పారు.పరీక్ష నిర్వహణ అనంతరం పరీక్ష ప్రశ్న పత్రాలను పోలీసు బందోబస్తు తో తరలించాలని సమాధాన పత్రాలను పకడ్బందీగా సీల్ చేసి పోస్టల్ శాఖ ద్వారా తరలించే ప్రక్రియ చేపట్టాలని అన్నారు. ప్రశ్నా పత్రాలు తరలింపులో క్లోజుడ్ వాహనంలో బందోబస్తు నడుమ తరలించాలని అన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని చెప్పారు. పరీక్ష ప్రశ్నపత్రాలను భద్రపరచుటకు పోలిస్ స్టేషన్ల లో తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రశ్నపత్రాలను పరీక్షా కేంద్రాల వద్దకు తీసుకువెళ్ళేటప్పుడు, తిరిగి వచ్చే టప్పుడు పటిష్ట పోలీసు బందోబస్తు కల్పించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో మాస్ కాపీయింగ్ మరియు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టు దిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఫ్లైయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేసి పరీక్షలు జరుగుతున్న తీరుపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దేవరాజం, జిల్లా విద్యాశాఖ అధికారి రాం కుమార్, డిపిఓ నారాయణ రావు, డి.ఎం.హెచ్.ఓ డా.మధుసూదన్, ఆర్.టి.సి, పోస్టల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో ఏబీవీపీని విస్తరింపజేసిన నాయకుడు

**- షహీద్ దగ్గు వెంకన్న 33వ వర్ధంతి**



**పరకాల, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణ బిజెపి శక్తి స్థల్ వద్ద షహీద్ దగ్గు వెంకన్న 33వ వర్ధంతిని ఘనంగా ఏబీవీపీ పరకాల పట్టణ పూర్వ విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షహీద్ దగ్గు వెంకన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ దగ్గు వెంకన్న పరకాలలో ఏబీవీపీ విస్తరించేందుకు ఎంతో కృషి చేశారని అలాంటి మహెూన్నతమైన వ్యక్తిని నరరూప హంతకులైన నక్సలైట్లు హత్య చేశారని, ఆయన ఒక్కని హత్య చేస్తే పరకాల లో జాతీయ వాదం ఆగిపోతుందకున్న నక్సలైట్ల. ఆయన హత్యతో పరకాలలో ఎంతోమంది జాతీయ వాదులు పెరిగారని గుర్తు చేశారు. ప్రతి రోజు పరకాల పట్టణ శాఖ వారిని స్మరించుకుంటుందని ఆయన మా నుండి శారీరకంగా దూరంగా ఉన్న ఆయన ఆశయాలు మాతోనే ఉన్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దేవునూర్ మేఘనాథ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జయంతి లాల్, బెజ్జంకి పూర్ణ చారి, దగ్గు రాజేశ్వరరావు సీనియర్ నాయకులు దగ్గు విజేందర్ రావు మారేడు గుండ భాస్కరాచారి చందుపట్ల రమణారెడ్డి పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి,ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కుక్కల విజయ్ కుమార్, పోశెట్టి శ్రీనివాస్, గంద్ర శ్రీనివాస్ రెడ్డి, మార్త రాజభద్రయ్య, చందుపట్ల రవీందర్ రెడ్డి, దంచనాల సత్యనారాయణ, మహ్మద్ గాలీఫ్, కోడెల లింగమూర్తి, కానుగుల గోపీనాథ్, ముత్యాల దేవేందర్, ఉడుత చిరంజీవి, వల్లభైన భద్రయ్య, రఘుపతి గౌడ్ మరియు పూర్వ ఏబీవీపీ నాయకులు పట్టణ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ ఓకళాశాలలో జూనియర్ ఇంటర్ ప్రవేశాల ప్రక్రియ షురూ

**బయ్యారం,మే17(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో 2024 -25 విద్యాసంవత్సరానికి గాను జూనియర్ కాలేజీల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఇంటర్ బోర్డు అధికారులు షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నెల తొమ్మిది నుంచి ఫస్ట్ ఫేజ్ అప్లికేషన్ల ప్రక్రియ మొదలయ్యింది. **షెడ్యూల్ ఇలా...:** దరఖాస్తుకు చివరి తేదీ: మే 31తరగతుల ప్రారంభం :జూన్ 1 మొదటి విడత ప్రవేశాల ముగింపు: జూన్ 30 మార్చిలో ప్రకటించిన ఫలితాలలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరం 86 శాతం ఉత్తీర్ణత తో జిల్లాలో మొదటి స్థానం,ఇంటర్ ప్రథమ సంవత్సరం 73 శాతం ఉతీర్ణత తో జిల్లాలో రెండోస్థానంలో నిలిచింది. 2024 - 25 విద్యా సంవత్సరానికి గాను మొదటి దఫా అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా కళాశాలలో బాలబాలికలకు ఎంపీసీ, బైపిసి, సిఈసి మరియు హెచ్ఈసి గ్రూపులు అందుబాటులో ఉండి తెలుగు,ఇంగ్లీష్ మీడియం లలో విద్యాబోధన సౌలభ్యంతో పాటు ఒక్కో గ్రూపులో 40 సీట్ల లభ్యత కలదు.




**ప్రభుత్వ కళాశాలల్లో చేరితే ప్రయోజనాలు:**

**కందకట్ల కోటేష్ ప్రిన్సిపాల్**

ప్రభుత్వ కళాశాలల్లో చేరితే విద్యార్థులకు పలు ప్రయోజనాలు ఉన్నాయి. ఉచిత ప్రవేశం,విద్య ,పాఠ్యపుస్తకాలు, ఉపకార వేతనాలు, తెలుగు,ఆంగ్ల మాధ్యమాలలో విద్యాబోధన, విశాలమైన క్రీడా ప్రాంగణం మరియు లైబ్రరీ సౌకర్యం కలదు.కళాశాలలో అధ్యాపకుల కొరత లేదు. ఉన్నత విద్యార్హతలు కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకులున్నారు. అందువల్ల విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం



చేసుకోవాలి. కళాశాలలకు నేరుగా వచ్చి ప్రవేశాల దరఖాస్తులు సమర్పించవచ్చు లేదా ఆన్లైన్లోనూ దరఖాస్తు చేసుకోవచ్చునని ప్రిన్సిపాల్ తెలిపారు.

# పరకాలలో నేడు పవర్ మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ నిలుపుదల

**పరకాల, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణంలో నేడు (శనివారం) ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు పరకాల 33 కె వి సబ్ స్టేషన్ పరిధిలో అన్ని 11కేవీ ఫీడర్స్ మరమ్మతులు జరుగుతున్నాయని, అదే విధంగా 33 కెవి కౌకొండ పరిధిలో ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం -1.00 వరకు అన్ని 11 కె వి ఫీడర్ లైన మరమ్మత్తులు జరుగును కావున పై న తెలిపిన ప్రాంతాలలో విద్యుత్ నిలిపి వేయడం జరుగుతుందని ఏఈ జి సత్యనారాయణ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులు, ప్రజలు అందరు సహకరించగలరని మనవి చేశారు.

# కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు





**పరకాల, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):**పరకాల మండలంలోని పోచారం గ్రామ సమైఖ్య సంఘ భవనంలో పాఠశాల విద్యార్థులకు యూనిఫాం దుస్తులు కుట్టడానికి ఏర్పాటు చేసిన కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు డిపియం, స్వామి, ఏపియం క్రాంతిలతో కలిసి ప్రారంభించారు. సభ్యులకు కేటాయించిన దుస్తులు 25 లోపు అప్పగించాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వర్గం కవిత, విఓ అధ్యక్షురాలు, సీఏలు మహిళా సంఘ ప్రతినిధులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గురువారం రాత్రి వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యం

**- అధికారుల అనుమతితో రోడ్ల పైన పోస్తున్న దృశ్యం**

**తొర్రూరు ప్రతినిధి, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆరుకాలం కష్టించి పనిచేసిన రైతు పండించిన వరి ధాన్యం చేతిలోకి వచ్చి నోటికి వచ్చే వరకు అన్ని కష్టాలు ఎదుర్కొంటారు. పండించే సమయంలో గాలి దుమారం వచ్చిన చేను పడిపోతుంది ,అకాల వర్షానికి చేతికొచ్చిన పంట తడిసి ముద్దవుతుంది ఎన్నో కష్టాలు అనుభవించి భారీగా ఖర్చు చేసి పండించిన పంటకు నాణ్యత లేదని కొంత , తేమ శాతం ఉందని కొంత ,అకాల వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దయినదని అలా కొద్ది రోజులు కష్టాలు అనుభవించాల్సిందే.. అదే తరహాలో మహబూబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని అమ్మాపురం ఐకెపి సెంటర్లో అమ్మకానికి పెట్టిన వరి ధాన్యం అమ్మాపురం గుగులోతు తండాకు చెందిన రైతు వి గురువారం రాత్రి పడిన అకాల వర్షానికి కొంతమేరకు తడిసి ముద్దయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పోసిణ ధాన్యం లోతట్టు ప్రాంతం కావడంతో వర్షపు నీరు అదే ప్రాంతం నుండి వెళ్ళటం జరిగిందని అధికారులు పేర్కొన్నారు. ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు రహదారిపై పోసేందుకు అనుమతించామని అన్నారు. రైతు పండించిన వరి ధాన్యంలో కొంతమేరకు తూకం వేసిన మరికొంత తడిసిన ధాన్యం ఆరాల్సి ఉందని అన్నారు. మరో రెండు రోజుల్లో వాటికి కూడా తూకం వేస్తామని చెప్పారు.





# రాంపురం హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం జరిగేది ఎప్పుడో..?

- చూసుకోవటానికె శిలా ఫలకం - సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, గార్ల మండల వైస్ ఎంపీపీ కట్టేబోయిన శ్రీనివాస్





**గార్ల, మే 17(పిసిడబ్ల్యూ న్యూస్):**గత ప్రభుత్వం సాధారణ అసెంబ్లీ ఎన్నికల జరగబోయే తరుణంలో హడావిడిగా గార్ల మండలం రాంపురం పాకాల ఏటి పై హై లెవెల్ బ్రిడ్జికి శంకుస్థాపన చేసి వంచన చేశారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో నైనా సమగ్ర సర్వే నిర్వహించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఐ రాష్ట్ర సమితి గార్ల మండలం ఆధ్వర్యంలో ప్రవహిస్తున్న పాకాల వాగు లో ఆందోళన నిర్వహించారు. గత కొంత కాలంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రలు, నిరాహార దీక్షలు, నిరసన ఉద్యమాలతో గత బిఆర్ఎస్ ప్రభుత్వ మంత్రులకు, ఎమ్మెల్యేకు, ఎంపీ కు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గార్ల మండల వైస్ ఎంపీపీ కట్టబోయిన శ్రీనివాస్ అన్నారు. పోరాటాల ఫలితంగా బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని చెప్పి గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాకాల ఏటి వద్ద శిలాఫలకాన్ని ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్నా ఈనాటి వరకు కూడా బ్రిడ్జి పనులు ప్రారంభించకపోవడం దేనికి సంకేతం అని అన్నారు. ఎన్నికలు వస్తున్నాయని చెప్పి ఎన్నికల్లో రాంపురం,మద్దివంచ మొదలగు గ్రామాల్లో ఓట్లు దండుకోవడానికి శిలాఫలకాలు ఏర్పాటు చేశారని అన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి 14 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని చెప్పి ఎన్నికల్లో ప్రజలను మభ్యే పెట్టారని అన్నారు. ఇప్పటికైనా రాంపురం, మద్దివంచ ప్రధాన సమస్య అయి నటువంటి రాంపురం పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం త్వరిత గతిన పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఒక వేళ నిధులు మంజూరు అయ్యి ఉంటే టెండర్ ని పిలిచి పనులు ప్రారంభించాలని అన్నారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పాకాల ఏటిపై శ్రద్ధ పెట్టి సమస్య పరిష్కరించాలని కోరారు. సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న,పళ్ళ కోటి,మాగం లోకేష్ ,ధరావత్ వీరన్న,ఎల్లంకి లాలు,సింగు రమేష్, వీరస్వామి,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాంపురం వద్ద పాకాల హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలి

- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ




**గార్ల, మే17(పిసిడబ్ల్యూ న్యూస్):** రాంపురం హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ మరియు అఖిలపక్షం ఆధ్వర్యంలో అనేక దశాబ్దాలుగా పోరాటాలు నిర్వహించిన పాలకులు నిమ్మకు నీరు ఎత్తినట్టుగా ప్రవరిస్తున్నారని అన్నారు. వర్షాకాలం సీజన్ లో ఆరు నెలలు రాక ,పోకలు బంద్ అవుతాయని రాంపురం, మద్దివంచ,కొత్త తండాతో సహా 10 గ్రామాలకు చెందిన వేల మంది వ్యయప్రయాసలకు ఓర్చి బయ్యారం,డోర్నకల్ మీదుగా ప్రయాణం చేయాలంటే 25 కిలోమీటర్ల దూరం వస్తుందని రైల్వే బ్రిడ్జి పై రావాలంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణం చేయాల్సి వస్తుందని ఈ విధంగా అనేక మంది మృత్యువాత పడ్డారని జిల్లాలో ఉన్న గత మంత్రి సత్యవతి,ఎంపీ కవిత,ఎమ్మెల్యే హరిప్రియ ప్రజలకు అనేక వాగ్దానాలు చేశారని బ్రిడ్జి మంజూర అయిందని ఉత్సవాలు జరిపారని అయినా నేటికీ కలగానే మిగిలిందని అన్నారు. నేడున్న కాంగ్రెస్ ప్రభుత్వం హై లెవెల్ బ్రిడ్జిని తాత్సారం చేయకుండా యుద్ధ ప్రాతిపదికన నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇర్రి రవి, గౌని మల్లేష్ ,బావ్ సింగ్,ధరావత్ రవి,చిర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

- కాంట్రాక్ట్ కార్మికుల పిఎఫ్ లెక్కలు తేల్చండి
- పెనాల్టీలను రద్దు చేయాలి: మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య








**ఇల్లందు,మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇల్లందు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ -పిఎస్ సి డబ్ల్యూయు ఐఎఫ్టియు అనుబంధం ఇల్లందు బ్రాంచ్ కమిటీ జనరల్ బాడీ సమావేశం కొండపల్లి రఘు అధ్యక్షతన స్థానిక చంద్ర కృష్ణ మూర్తి భవనంలో జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పాల్గొని మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు నయాపైస జీతాలు పెంచలేదన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద కాంట్రాక్టు కార్మికులు వేతనాలు పెంచుతారని నమ్మకంతో ఎదురు చూస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వం ఏర్పాటుకు ప్రత్యేకంగా కోల్ బెల్ట్ లో సహాయపడ్డ కార్మికుల జీతాలు పెంచాలన్నారు.ఇప్పటికే యూనియన్ ప్రతినిధి బృందంతో పాటు నేను కూడా సింగరేణిని పర్యవేక్షిస్తున్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కని కలిసి జీతాల పెంపు పై నిర్ణయం తీసుకోమని కోరానని అన్నారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల సీఎం పిఎఫ్ లెక్కలు మూడు సంవత్సరాల నుండి చూపడం లేదన్నారు. ఈ లెక్కల కోసం కార్మికులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.సింగరేణిలో పెనాల్టీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం 15 మందితో బ్రాంచి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. అధ్యక్షులుగా కె వెంకట నాయక్,ఉపాధ్యక్షులుగా బాలు చౌహన్, కార్యదర్శిగా కొత్తపల్లి రఘు,సహాయ కార్యదర్శిగా జి రాజేష్,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సిహెచ్ మోహన్, కోశాధికారిగా సత్యనారాయణ తో పాటు మరో ఎనిమిది మంది కార్యవర్గ సభ్యుల్ని ఎన్నుకున్నారని తెలిపారు .ఈ జనరల్ బాడీ లో ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, శ్యామల,సుమిత్ర, సైదా, శారద ఇస్తారి,చంద్రు నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు,ఎరువులు,పురుగుల మందు అమ్మినచో కఠిన చర్యలు: ఏవో కమల






**బీర్పూర్, 17(పీసిడబ్ల్యూ న్యూస్):** బీర్పూర్ మండలంలోని బీర్పూర్, తిమ్మాపూర్, బరంగ్ ఎడిగి గ్రామాలలోని ఎరువులు,పురుగులు, విత్తనాల దుకాణాలను తనిఖీ చేసిన ఏవో కమల.అనంతరం మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, ఎరువులు,పురుగుల మందులు అమ్మినచో కఠిన చర్యలు తీసుకుంటామని అని అన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**హనుమకొండ ప్రతినిధి, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్టేషన్ ఘనపూర్ మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన నీరటి సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విషయం తెలుసుకొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా సముద్రాల గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఇమ్మడి ప్రసాద్ అనారోగ్యం తో బాధపడుతుంటే వారి ఇంటికి వెళ్లి వారికి ధైర్యం చెప్పి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి : ఆర్.కృష్ణయ్య

**కాచిగూడ,మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం బీసీ రిజర్వేన్లు పెంచిన తర్వాతే సర్పంచ్, ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించాలని బీసీ సంఘాలు, కుల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ,రాష్ట్ర కన్వీనర్ లాల్‌కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం కాచిగూడలోని అభినందన్ హెూటల్‌లో 13 బీసీ సంఘాలు, 30 కుల సంఘాలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోలో స్థానిక సంస్థల రిజర్వేషన్లను 20 నుంచి 42 శాతం వరకు పెంచుతామన్న హామీని నెరవేర్చాలని గుర్తుచేశారు. కులగణన చేపట్టి, బీసీలకు 50 శాతం రిజర్వేన్లు అమలు చేసిన అనంతరమే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎన్నికలను అడ్డుకుంటామని హెచ్చరించారు. కులగణన పట్ల సీఎం రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు దానకర్ణాచారి, నీల వెంకటేశ్,వేముల రామకృష్ణ, చంద్రశేఖర్, ఉదయ్, రఘుపతి, ప్రణితరాణి,రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## దంచి కొట్టిన వాన... పొంగి పొర్లుతున్న వాగులు






**బయ్యారం, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గురువారం సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు వాన దంచి కొట్టింది జిల్లావ్యాప్తంగా 1131.8 ఎం ఎం ఎస్ వర్షం పడగా గార్ల మండలంలో 104.4 ఎంఎంఎస్, బయ్యారం మండలంలో 91.4 ఎంఎంఎస్ వర్షం కురిసింది.మండల వ్యాప్తంగా అర్ధ సంవత్సరం వాన పడిందని రైతన్నలు తెలిపారు. ఈ వర్షాల కారణంగా బయ్యారం చుట్టుపక్కల ఉన్న పాకాల, అలిగేరు,మసివాగు, పందిపంపుల వాగు, రాళ్లవాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. చెక్ డాములు మత్తడి పోస్తున్నాయి. బయ్యారం పెద్ద చెరువు లో ప్రస్తుత నీటిమట్ట 9.0 అడుగులకు వచ్చింది. రైతులు ఖరీఫ్ పంటకు సిద్ధమవుతున్నారు.

### పిడుగుపాటుకు పాడి గేదె మృతి..

మండలంలో వెంకట్రాంపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సన్యా తండాలో పిడుగుపాటుకు మృత్యు వాత పడింది. దాని విలువ సుమారు 50000..

# కల్లబొల్లి మాటలతో రైతాంగానికి కాంగ్రెస్ చేటు

**- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తాం -ఇది అసెంబ్లీ ఎన్నికల ముందు మాట - వానకాలం నుంచి ధాన్యానికి బోనస్ ఇస్తాంబిఇది లోక్ సభ ఎన్నికల ప్రచారంలోని మాట..**

**- కేవలం సన్నధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తాంబిఇది సీఎం రేవంత్ తాజామాట - మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ**




**ఇల్లందు, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా రాష్ట్రంలోని రైతులను గోస పుచ్చుకుంటున్న సర్కార్ కు వ్యతిరేకంగా బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు ఈరోజు ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో స్థానిక జగదాంబ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, ఇల్లందు నియోజకవర్గ ఐదు మండలాల అధ్యక్షులు, మున్సిపల్ పాలకవర్గ కౌన్సిలర్లు, బిఆర్ఎస్పార్టీ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఆర్ ఎస్ పార్టీ ఫౌండర్ మాజీ జిల్లా అధ్యక్షులు చైర్మన్ దిండిగాల రాజేందర్ మరియు ఇల్లందు నియోజకవర్గ ఐదు మండలాల అధ్యక్షులు మాట్లాడుతూ....రైతుల హక్కులను కాపాడేందుకు వారికి అండగా నిలిచేందుకు బిఆర్ఎస్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని వారు అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే క్వింటాలకు 500 రూపాయల బోనస్ ధాన్యానికి చెల్లిస్తామని దొంగ హామీలు ప్రకటించిన రేవంత్ రెడ్డి ,కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అవసరం తీరగానే నాలుక మడత వేసి లోక సభ ఎన్నికలు ముగిసి ముగియగానే బోనస్ పై నాలుక మర్లేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై బిఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ ముగిసిన తెల్లారే వరికి 500 రూపాయల బోనస్ ఇస్తామని ప్రకటించి ఇప్పుడు ప్రభుత్వం సన్న ఒడ్లకే బోనస్ అంటూ చేసిన తాజా ప్రకటనపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నట్టు తెలియజేశారు.. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన మర్నాడే వరికి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ముఖ్యమంత్రి ఇప్పుడు సన్న ఒడ్ల కు మాత్రమే బోనస్ ఇస్తామంటూ తెలంగాణ రైతాంగాన్ని వంచించారని, మోసం చేశారని, దగా చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో 90 శాతం మంది రైతులు దొడ్డు రకం వరి పండిస్తారని ఈ విషయం తెలిసి కూడా సన్నవడ్లకే బోనస్ ఇస్తామని ఎట్లా ప్రకటిస్తారని..??? ప్రశ్నించారు... డబ్బాలో ఓట్లు పడగానే కాంగ్రెస్ పార్టీకి రైతులతో అవసరం తీరిందని అందుకే నాలుక మర్లేసి ఎప్పటి మాదిరిగానే నయ వంచనకు పూనుకున్నదని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నుండి కూడా ఏనాడు రైతన్న లాభపడింది లేదని ఆనాటి కాంగ్రెస్ పార్టీ పాలనను గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కరువు అని కాంగ్రెస్ పార్టీ అంటేనే కరెంటు కోత అని నేడు ప్రత్యక్ష ఉదాహరణలు ఉన్నాయని అన్నారు. దొంగ హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్న వడ్లకు మాత్రమే అనే మాటను ఎన్నికలకు ముందు చెప్పి ఉంటే కాంగ్రెస్ పార్టీని రైతులు తుక్కు తుక్కు చేసే వాళ్ళని అన్నారు. రైతుబంధు , రైతు భరోసా ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని అన్ని రకాలుగా కాంగ్రెస్ మోసం చేస్తుందని దుయ్యపట్టారు. ఇచ్చిన హామీల్లో మరో దానికి ఎగనామం పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్ని స్తున్నదా....?? ఆ పార్టీ మాటలు నమ్మిన రైతుల ఆశలు అడియా శలే కానున్నాయా అంటే అవుననే సమాధానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన బోనస్ హామీ ప్రభుత్వానికి ఆర్థికంగా భారమవుతుందన్న కారణంతోనే తప్పించుకునేందుకు ప్రయత్ని స్తుందని విమర్శి ంచారు. నాటి కరోనా కష్ట కాలంలో కూడా ఆనాడు ముఖ్యమం త్రిగా పని చేసిన కేసీఆర్ రైతన్నకు వెన్నుదం డగా ఉంటూ 7000 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేశారని గుర్తు చేశారు.. కెసిఆర్ పాలనలో ఏనాడు కూడా రైతన్నలు కష్టపడింది లేదని రైతు పక్షపాతి టిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్రం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు... అన్నదాతను ఆదు కోవాల్సిన ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోవట్లేదు అని ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

---

# చెరువు కాల్వలు కాదు.. ఇవి రహదారులే ?

**- అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పాదచారులు.?**

**తొర్రూర్ ప్రతినిధి, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం పాదచారులకు శాపంగా మారిందని ప్రతినిత్యం దేవాలయానికి వెళ్లే భక్తులు మురికి నీరు నుండి వెళ్లాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ నుండి చింతలపల్లికి పోయే రహదారిలో దత్తు బిల్డింగ్ పక్క నుండి కృష్ణ మందిర్ వెనక గేటు కి వెళ్లే ప్రాంతం అది. ప్రతి వర్షాకాలంలో ఈ ప్రాంతం మొత్తం చెరువు కాలువల్లాగా మారి పాదచారులు నడవలేక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని దీనికి తోడు ద్విచక్ర వాహనదారులు గతంలో ఎంతోమంది గాయాలైన సందర్భాలు లేకపోలేదని అన్నారు. చింతలపల్లి రోడ్డు ఎత్తు కావడంతో ఈ



రహదారి లో తట్టు ప్రాంతంగా మారి అక్కడే మీరు నిలుస్తుందని పలుమార్లు ఆ ప్రాంతవాసులే కాకుండా చింతలపల్లి వాసులు కూడా మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని అంటున్నారు. ఇదే కాకుండా దత్తు బిల్డింగ్ లో ఉన్న గిరిజన హాస్టల్ విద్యార్థినిలు ఆ బిల్డింగ్ పైన ఉన్న వాటర్ ట్యాంక్ లోకి నీరుని నింపేందుకు మోటర్ ఆన్ చేసి వదిలేస్తున్నారని దానితో ట్యాంక్ నిండా నీరు నిండి వచ్చిన నీటితో కూడా ఈ రహదారి జలమవుతుందని స్థానికులు గతంలో ఎన్నోసార్లు ఇంటి ఓనర్ కి తెలియపరచినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని అంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు లోతట్టుగా ఉన్న10 మీటర్లరోడ్డునఎత్తుగా సీసీ రోడ్డు పోస్తే తప్ప ఎవరు ఏమి చేయలేరని అదొక్కటే మార్గమని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ప్రాంతాన్ని అధికారులు సందర్శించి ఈ వర్షాకాలంలోపు మరమ్మతులు నిర్వహించకపోతే పాదచారులు మాత్రం నడికే పరిస్థితి లేదని అధికారుల తీరుపై మండిపడుతున్నారు.

---

# అకాల వర్షాలతో పంట నష్టపోయిన

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- జిల్లా కార్యదర్శి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గౌని ఐలయ్య**





**గార్ల,బయ్యారం మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కురిసిన భారీ వర్షానికి మొక్కజొన్న, వరి పంటలు నీట మునిగి రైతులకు నష్టాన్ని కలుగజేశాయని, వర్షం వల్ల తడిసిన ధాన్యానికి అధికంగా తేమ ఉండటం వల్ల ఐకెపి సెంటర్లలో పంటను కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది పెట్టకుండా పూర్తిగా ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆరుకాలం కష్టపడిన రైతుకు అకాల వర్షాల వల్ల తీవ్రమైన నష్టం కలుగుతుందని, పండించిన పంటను ఆరబెట్టుకోవడానికి గాని, ధాన్యాన్ని నిల్వ ఉంచుకోవడానికి గిడ్డంగుల సౌకర్యం లేదని,తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి తక్షణమే ప్రభుత్వం గిడ్డంగులను నిర్మించాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ప్రత్యేక బీమా సౌకర్యాన్ని ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని,ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అదే విధంగా రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చేందుకు చట్టాన్ని తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయానికి సబ్సిడీ కింద విత్తనాలు, ఎరువులు సప్లై చేయడం వల్ల రైతుకు పెట్టుబడి వ్యయం తగ్గుతుందని,దీనివల్ల వ్యవసాయం వృద్ధి చెందుతుందని, రైతులు అప్పుల బారిన పడకుండా ఉంటుందని తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ, వాటిని తక్షణమే అమలు చేసి రైతంగానే ఆదుకో వాలని అన్నారు. తడిసిన ధాన్యాన్ని ఎటువంటి అభ్యంతరాలు పెట్టకుండా మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతంగానే ఆదుకోవాలని అన్నారు. తేమ సాకు చూపెట్టి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తే రైతులందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

---

# ఆకాశంలో అద్భుతాలుగా ప్రజలకు కనువిందు చేసిన దృశ్యాలు





**తొర్రూరు ప్రతినిధి, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంవత్సరంలో ఏదో ఒకసారి వర్షాలు కురిసే సమయంలో ఆకాశంలో అద్భుతాలు కనిపిస్తూ ఉంటాయి. గత రెండు రోజులుగా అకాల వర్షాలు కురుస్తూ ప్రజలను భయభ్రాంతులకుగురి చేస్తున్న గాలి దుమారాలకు ఎక్కడి వారు అక్కడే నిలిచిపోతున్నారు. తొర్రూరు మండల కేంద్రంలోని ఒక గ్రామ ప్రాంతంలో వెళుతున్న పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి మనోహర స్వామికి ఆకాశంలో కనిపించిన దృశ్యాలను తన కెమెరాలో బంధించారు. ఈ దృశ్యా లను ఆ ప్రాంత వాసులు కూడా చూసి అరుదుగా కనిపించే దృశ్యాలను చూడటం మే కాకుండా ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కలిసిన డిసిసిబి చైర్మన్ రవీందర్ రావు



**హనుమకొండ ప్రతినిధి, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ సెక్రటేరియట్ లో శుక్రవారం వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు మర్యాద పూర్వకం కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు అభివృద్ధి పై, రుణమాఫీ గురించి చర్చించారు. ఆయన వెంట హైదరాబాద్ డిసిసిబి, ఖమ్మం డిసిసిబి, నిజామాబాద్ డిసిసిబి, మెదక్ డిసిసిబి,ఆదిలాబాద్ డిసిసిబి చైర్మన్లు ఉన్నారు.

# తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి


**- యూత్ కాంగ్రెస్ భూపాలపల్లి నియోజకవర్గ ప్రెసిడెంట్ యార అజయ్ రెడ్డి**

**చిట్యాల/మొగుళ్లపల్లి, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** త్వరలో జరగబోయే నల్గొండ, వరంగల్, ఖమ్మం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుని వలె చేయాలని యూత్ కాంగ్రెస్ భూపాలపల్లి నియోజకవర్గ ప్రెసిడెంట్ యార అజయ్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులంతా అండగా నిలవాలని కోరారు. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో కార్యకర్తలు ఎలాగైతే పనిచేశారో తీన్మార్ మల్లన్న విజయం కోసం అదేవిధంగా కృషి చేయాలన్నారు. ఈ నెల 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో అనుసరించాల్సిన వ్యూహాలపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రజల కోసం తన ప్రాణాన్ని పణంగా పెట్టే తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు.



# పాఠశాలల పున ప్రారంభానికి ముందే మౌలిక వసతులు పూర్తి

- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య






**వరంగల్ ప్రతినిధి, మే 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు, తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సీఎస్ శాంతి కుమారి సమీక్ష పాఠశాలల పున ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన కనీస మౌలిక వస్తువుల కల్పన పనులు పూర్తి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. మండల సమాఖ్య లచే ఏకరూప దుస్తుల తయారీ చేయించి వచ్చే జూన్ 10లోగా విద్యార్థులకు అందించే చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ శ్రీనివాస్, డీఆర్డీఓ కౌసల్యాదేవి, డిఎస్ డిఓ సంధ్యారాణి, డి సి సి ఓ శివ ప్రసాద్ రెడ్డి, కాలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వ నారాయణ, రమేష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులు ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా మార్చి 15 నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లక్షా 15 వేల దరఖాస్తులను పరిష్కరించామని, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసినందున మరోసారి ధరణి దరఖాస్తుల ప్రత్యేక డ్రైవ్ పునః ప్రారంభించాలని, మే చివరి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ధరణి దరఖాస్తుల పరిష్కారం పై జిల్లా కలెక్టర్లు రెగ్యులర్గా తహసిల్దారులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పెండింగ్ సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యుల్స్ లలో చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో అధికంగా రెవెన్యూ, ధరణి సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని, వీటి ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సీఎస్ అన్నారు. లోక్ సభ ఎన్నికల పోలింగ్ ఉన్నప్పటికీ రికార్డు సమయంలో 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, మరో 15 లక్షల మెట్రిక్ టన్నుల మేర కొనుగోలు చేయాల్సి ఉందని, వీటిని సత్వరమే కొనుగోలు చేయాలని అన్నారు. 5 రోజులపాటు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలని సీఎస్ సూచించారు. ధాన్యం కొనుగోలు పురోగతి అంశాలను ఎప్పటికప్పుడు ప్రచారం చేయాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వేలం వేశామని, వీటిని త్వరితగతిన కొనుగోలు దారులకు అప్పగించాలని, గోడౌన్ల నుంచి త్వరితగతిన ధాన్యం తరలింపు పూర్తి కావాలని సీఎస్ సూచించారు.

## నాలాలపై కప్పు వేయండి... ప్రజల ప్రాణాలు కాపాడండి

- రద్దీగా ఉండే ప్రాంతాలలో నోరు తెరుచుకున్న నాళాలు...?





**తొర్రూర్ ప్రతినిధి, మే 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** కొద్దిరోజుల్లో వచ్చేది వర్షాకాలమే. రద్దీగా ఉండే రహదారులలో వర్షపు నీరు చేరి నోరు తెరుచుకున్న నాళాలు పై కప్పులు లేక ఎంతమంది అందులో పడి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి కూడా ఉందని వాహనదారులు ,పాదచారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్ నుండి కంటయపాలెం వెళ్లే రహదారి మూలమలుపు వద్ద ఎడమవైపు రోడ్డు మధ్యలో నాలా కూలిపోయి భారీగా రంధ్రం ఏర్పడిందని గత కొన్ని నెలలుగా ఉండిపోయిందని స్థానికులు ఆ ప్రాంత పరిస్థితిని వివరించారు. అది మూలమలుపు కావడంతో ఏదైనా భారీ వాహనాలు వచ్చిన ద్విచక్ర వాహనదారు అటువైపు వెళితే వర్షపు నీటితో నిండి అది నాలా అని తెలవక అందులో పడి ప్రాణాలు కోల్పోయే అవకాశాలు లేకపోలేదని అంటున్నారు. ఇదే కాకుండా స్టేట్ బ్యాంకు ఎదురుగా నూతనంగా నిర్మించిన నాలా పై కప్పును బిగించారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షానికి లోపలి ప్రాంతంలో చెత్త నుండి పోగా వాటిని తొలగించేందుకు పైకప్పులను తీసి ఉంచారు. ఇది ఇలానే కొనసాగితే వృద్ధులు గాని బ్యాంకుకు వచ్చిన ఖాతాదారులు ద్విచక్ర వాహనదారులు నాలా లో పడిపోయి భారీ ప్రమాదాలకు గురి కావటమే కాకుండా ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడవచ్చు అని ఆ ప్రాంతాల్లో ఉన్న వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ నాళాలపై మరమ్మతులు నిర్వహించి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు.

# నాటుసారా నిర్మూలన లక్ష్యంగా పని చేయండి.. ఎక్సైజ్ శాఖ ఆదేశాలు



**హైదరాబాద్,మే 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** ఎక్సైజ్ శాఖ లక్ష్యాలను చేరుకోవాలంటే అధికారులతోపాటు సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఇ. శ్రీధర్ అన్నారు. తెలంగాణ అబ్కారీ భవన్‌లో శుక్రవారం తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల సమీక్షా సమావేశం జరిగింది.తెలంగాణలో మళ్లీ నాటుసారా తయారీ చేస్తున్నట్లు అధికారుల దాడుల్లో తేలిందన్నారు. రాష్ట్రంలోని 26 ఎక్సైజ్ పోలీసు స్టేషన్ల పరిధిలో నాటుసారా తయారీ చేస్తున్నట్లు బయటపడిందన్నారు. ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు కలిసి మూడు నెలల్లో నాటుసారా ఆనవాళ్లు కనిపించకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నాటుసార తయారీ విషయంలో ప్రభుత్వం కూడా చాలా సీరియస్‌గా ఉందన్నారు.నాటుసారాతో పాటు ఎన్నికల సందర్భంగా చాల ప్రాంతాల్లో నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ వస్తున్నట్లుగా తేలిందన్నారు. నాన్‌డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను తెలంగాణలోకి రాకుండా ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రత్యేకమైన నిఘా పెట్టి దాడులు నిర్వహించాలన్నారు. ప్రధానంగా వేసవిలో బీర్లు స్టాక్ లేదనే వార్తలు వస్తున్నాయని, రికార్డుల ప్రకారం పరిశీలిస్తే గత సంవత్సరం కంటే ఎక్కువ బీరు నిల్వలు ఉన్నట్లు తేలిందన్నారు. మద్యం దుకాణాల్లో బీర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అదేశించారు.నాటుసారా తయారీకి వినియోగించే ముడి సరుకుల రవాణాపై ప్రత్యేక నిఘా పెంచి, దాడులు నిర్వహించి నాటుసారా తయారీని తుదముట్టించాలని ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి ఆదేశించారు. ఆగస్టు నాటికి పూర్తిగా నిర్మూలించడానికి ప్రణాళికలు రూపొందించుకొని కార్యాచరణ చేపట్టాలని అదేశించారు. నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యాన్ని రవాణా కాకుండా చర్యలు చేపట్టాలని, కల్తీ కల్లు తయారీకి వినియోగించే సిహెచ్, డైజోఫాం, ఆల్ఫాజోలమ్ లాంటి పదార్థాలను అరికట్టాలన్నారు. గంజాయి, నార్కోటిక్, ఇతర మత్తు మందుల తయారీ, దిగుమతి, అమ్మకాలపై నిఘా పెట్టాలని ఆదేశించారు. అవసరమైతే తెలంగాణలోని పలు జిల్లాల్లో పోలీసుల సహకారం తీసుకొని నాటుసారా తయారీపై ఉక్కు పాదం మోపాలని ఆదేశించారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల హాల్ టికెట్లు విడుదల




**హైదరాబాద్,మే 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల హాల్ టికెట్లు విడుదలయ్యాయి. ఈ నెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. జూన్ 3వ తేదీ వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. ఉదయం 9 నుంచి మ. 12 గంటల వరకు ఫస్టియర్ విద్యార్థులకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు సెకండియర్ విద్యార్థులకు పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అడ్వానస్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను ఇంటర్మీడియట్ బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకువచ్చింది. సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులు నేరుగా ఇంటర్ బోర్డు వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత విద్యార్థులు తమ ఫొటో, సంతకం, పేరు, మీడియంతో పాటు ఏయే సబ్జెక్టులు రాస్తున్నారో గమనించాలి. వాటిలో ఏవైనా తప్పులు ఉంటే తక్షణమే సంబంధిత కాలేజీ ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలి. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్లపై ప్రిన్సిపాల్స్ సంతకాలు లేకపోయినా విద్యార్థులను పరీక్ష రాసేందుకు అనుమతించాలని ఇంటర్ బోర్డు చీఫ్ సూపరింటెండెంట్లకు ఆదేశాలు జారీ చేసింది.

### పిజిఇసెట్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షలు, టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల నేపథ్యంలో టిఎస్‌పిజిఇసెట్ పరీక్షల షెడ్యూల్‌లో మార్పులు చేసినట్లు కన్వీనర్ ఎ.అరుణ కుమారి వెల్లడించారు. జూన్ 6 నుంచి 9వ తేదీ వరకు జరగాల్సిన పిజిఇసెట్ పరీక్షలను జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు పరీక్ష తేదీలలో మార్పులను మార్పును గమనించాలని కన్వీనర్ కోరారు.

## ఎమ్మెల్సీ దండె విఠల్‌కు సుప్రీంకోర్టులో ఊరట.. హైకోర్టు తీర్పుపై స్టే



**ఆదిలాబాద్,మే 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దండె విఠల్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఎమ్మెల్సీగా ఆయన ఎన్నికల చెల్లదని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అత్యున్నత న్యాయస్థానం స్టే ఇచ్చింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను జులైకి వాయిదా వేసింది.ఆదిలాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున 2022లో దండె విఠల్ ఎన్నికయ్యారు. అయితే ఫోర్జరీ సంతకాలతో తన పేరిట నామినేషన్ ఉపసంహరణ పత్రాలు సమర్పించారని కాంగ్రెస్ అభ్యర్థి పాతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో సుదీర్ఘ వాదనల అనంతరం దండె విఠల్ ఎన్నికల చెల్లదని హైకోర్టు ప్రకటించింది.హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దండె విఠల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఈ మేరకు స్టే విధించింది.

## బూటకపు ఎన్‌కౌంటర్లపై ప్రభుత్వాలను హెచ్చరిస్తూ మావోల లేఖ

**హైదరాబాద్,మే 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** బూటకపు ఎన్‌కౌంటర్లను హెచ్చరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మావోలు శుక్రవారం లేఖ రాశారు. అల్లూరి డివిజన్ కమిటీ పేరుతో మావోయిస్ట్ పార్టీ శుక్రవారం లేఖ విడుదల చేసింది. భారత విప్లవోద్యమం నిర్మూలన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతుక దాడిని ఓడిద్దామని పిలుపునిచ్చారు. మావోయిస్టుల పేరుతో ఆదివాసీలను దొరకబట్టి చంపుతున్నారని.. బూటకపు ఎన్‌కౌంటర్లను నిజమైన ఎన్‌కౌంటర్లగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఆపరేషన్ కగార్ దాడి విప్లవ ప్రతిఘాతుకం సూరజ్ కుండ్ వ్యూహాత్మక దాడిలో భాగమేనని చెప్పారు.మూడున్నర నెలల కాలంలో 60 మంది అమాయక ఆదివాసీ మహిళలు పిల్లలను వృద్ధులను పొట్టన పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. రాజ్యమే ఆదివాసీ గ్రామాలపై డ్రోన్ల ద్వారా బాంబులు వేస్తున్నారని చెప్పారు. ఉపా లాంటి క్రూర చట్టంతో అక్రమ కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ఛత్తీస్ గడ్ నరమేధంపై పౌర హక్కులు కార్మిక కర్షక విద్యార్థి మేధావి లోకం సంఘీభావంగా నిలవాలని కోరుతున్నామని తెలిపారు. మావోయిస్టు అధికార ప్రతినిధి ఆజాద్ పేరుతో ఈ లేఖ విడుదల అయింది.




# ఆర్టీసీకి ఎన్నికల ఆదాయం ఎంతొచ్చిందో తెలుసా..?




**హైదరాబాద్,మే 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** లోక్‌సభ ఎన్నికలు టీఎస్‌ఆర్టీసీకి భారీగా ఆదాయం తెచ్చిపెట్టాయి. ఎన్నికల సమయంలో 3,500 పైచిలుకు బస్సులను రెండు తెలుగు రాష్ట్రాలకు ఆర్టీసీ నడిపించింది. తెలంగాణలో సుమారు 1,500 బస్సులు, ఆంధ్రప్రదేశ్‌కు దాదాపు వెయ్యికి పైగా బస్సులను తిప్పింది. జేబీఎస్?, ఎంబీబీఎస్? వంటి ప్రధాన బస్టాండ్?లతో పాటు ఎల్బీనగర్, ఉప్పల్, కూకట్‌పల్లి, మియాపూర్, ఆరాంఘర్ తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడిపించింది. దీంతో రవాణా సంస్థకు 23 గంటల్లోనే పెద్దఎత్తున ఆదాయం సమకూరింది.పోలింగ్ రోజైన ఈ నెల 13న ఆర్టీసీ బస్సుల్లో 54 లక్షల మంది ప్రయాణించారు. తద్వారా సంస్థకి రూ.24.22 కోట్ల ఆదాయం సమకూరింది. ఇక ఎన్నికల తెల్లారి (14వ తేదీన) 54 లక్షల మంది ప్రయాణించారు. టికెట్ కొనుగోలు చేసిన వారి ద్వారా ఆదాయం రూ.15 కోట్లు సమకూరాయని అధికారులు తెలిపారు. ఇందులో మహాలక్ష్మి ఉచిత ప్రయాణంతో రూ.9 కోట్లు ఉన్నాయని వెల్లడించారు. అయితే ఈ మొత్తాన్ని ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది.

## ఆసిఫాబాద్ అడవుల్లో తీవ్రగాయాలతో ఎలుగుబంటి మృతి..



**ఆసిఫాబాద్,మే 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని పెంచికల్‌పేటలో అనుమానాస్పద స్థితిలో ఎలుగుబంటి మరణించింది. పెంచికల్‌పేటలోని అగర్‌గూడ సమీపంలోని అడవుల్లో తీవ్ర గాయాలతో ఎలుగు కలేబరం లభించింది. దాని మృతికిగల కారణాలు తెలుసుకునేందుకు నమూనాలు సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపినట్లు అధికారులు తెలిపారు. వేటగాళ్ల వల్ల విషప్రయోగం వల్ల చనిపోయిందా లేదా విద్యుదాఘాతంతోనా అనేవిషయాలపై దృష్టి సారించామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సుధాకర్ వెల్లడించారు. అది ఎవరిపైనానా దాడిచేసినప్పుడు చంపి ఉంటారని అనుమానిస్తున్నారు. దాని మృతదేహంపై వివిధ భాగాల్లో గాయాలున్నాయని చెప్పారు. దర్యాప్తులో పూర్తి వివరాలు తెలుస్తాయని తెలిపారు.

## హైదరాబాద్‌వాసులకు గుడ్‌న్యూస్...

**- మెట్రో రైలు వేళలు పొడిగింపు**

**హైదరాబాద్,మే 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణికులకు శుభవార్త! మెట్రో రైలు వేళలను రాత్రి 11.45 గంటల వరకు పొడిగించారు. ప్రస్తుతం రాత్రి 11 గంటల వరకే మెట్రో టెర్మినల్ నుంచి చివరి మెట్రో ఉండేది. కానీ ఇప్పుడు చివరి మెట్రో రాత్రి 11.45 గంటలకు బయలు దేరనుంది. ఈ మార్పు ఇవాల్టి నుంచే అమలులోకి వచ్చింది. అంతేకాదు ప్రతి సోమవారం ఉదయం 5.30 గంటలకే మెట్రో సేవలు ప్రారంభం కానున్నాయి. మిగతా రోజుల్లో ఎప్పటిలాగే ఉదయం 6 గంటలకు మెట్రో సేవలు ప్రారంభమవుతాయి.



# ఎట్టకేలకు తెగిన పంచాయితీ.. రూ. 2 లక్షలు ఇచ్చాకే తల్లికి తలకొరివి పెట్టిన కుమారుడు

**నేరేడుచర్ల,మే 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** మానవత్వం మంట కలిసిపోతుంది. మానవ సంబంధాలు, విలువలు రోజురోజుకు దిగజారుతూ అంతరించిపోతున్నాయి. కుటుంబ సభ్యుల మధ్య ఒకప్పుడు ప్రేమానురాగాలు ఉండేవి. రాను రాను డబ్బుపై వ్యామోహం పెరిగి బంధుత్వాలు తగ్గుకుంటూ వస్తున్నాయి. ఆస్తి పాస్తులు ఉంటే చాలు తల్లిదండ్రులు కూడా అవసరం లేదని రుజువు చేస్తున్న ఘటనలు చూస్తున్నాం. తల్లిదండ్రులు తమ బిడ్డలను ఎంతో ప్రేమానురాగాలతో పెంచి పెద్ద చేస్తారు. కానీ చివరికి అలాంటి తల్లిదండ్రులని పట్టించుకోని దీన స్థితి నెలకొంది. బంగారం, డబ్బుల కోసం చివరకు చనిపోయిన తల్లి అంత్యక్రియలు నిర్వహించకుండా రెండు రోజులు రోజులు ఆపి ఘటన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలోని కందులవారి గూడెం గ్రామంలో వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.కందులవారిగూడేనికి చెందిన వేము వెంకటరెడ్డి, లక్ష్మమ్మ (80) దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలున్నారు. గతంలోనే లక్ష్మమ్మ భర్త వెంకటరెడ్డి, చిన్న కుమారుడు కూడా చనిపోయారు . దీంతో నేరేడుచర్లలో ఉంటున్న చిన్న కుమార్తె వద్ద గత ఐదేళ్లుగా లక్ష్మమ్మ ఉంటుంది.



లక్ష్మమ్మ ఇటీవల కాలు జారి కింద పడింది. దాంతో ఆమెను మిర్యాలగూడలోని ఓ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు. ఆమె పరిస్థితి విషమించడంతో ఇంటికి తీసుకెళ్లండని డాక్టర్లు సూచించారు.దీంతో లక్ష్మమ్మను ఆక్సిజన్ సపోర్ట్‌తో చిన్నకుమార్తె తన ఇంటికి తీసుకెళ్లింది. బుధవారం రాత్రి 9 గంటలకు ఇంటి ముందు ఉన్న వెంచర్ వద్ద అంబులెన్స్ వచ్చి ఆగింది. ఈలోగా లక్ష్మమ్మ కుమారుడు అక్కడికి చేరుకుని.. పెద్దమనుషులతో పంచాయితీ పెట్టించారు. లక్ష్మమ్మను కందులవారిగూడెం తీసుకెళ్తానని చెప్పడంతో.. మిగతా కూతుళ్లు ఆస్తి పంపకాలు తేలే వరకు అంబులెన్స్ కదిలేది లేదని పట్టుపట్టారు. చివరకు రాత్రి 11 గంటల సమయంలో లక్ష్మమ్మ కన్నుమూశారు.మృతదేహాన్ని కందులవారిగూడెం తరలించినా కొడుకు కూతుళ్ల పంచాయితీ మాత్రం ఆగలేదు. లక్ష్మమ్మ గతంలో రూ.21 లక్షల వరకు పలువురికి అప్పులిచ్చారు. ఆమె ఒంటిపై 20 తులాల బంగారు ఆభరణాలున్నాయి. అయితే లక్ష్మమ్మ వైద్య ఖర్చులు భరించిన చిన్నకూతురికి రూ.21 లక్షల్లోంచి రూ.6 లక్షలు ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. మిగిలిన రూ.15 లక్షలకు సంబంధించిన పేపర్లను కుమారుడికి అప్పజెప్పారు. 20 తులాల బంగారు ఆభరణాలను ముగ్గురు కూతుళ్లు పంచుకున్నారు. అంతా అయిపోయిందిలే అనుకుంటున్నా సమయంలోనే కుమారుడు కొత్త పేచీ పెట్టాడు. తాను అంత్యక్రియల ఖర్చు భరించలేనని, తనకు డబ్బులిస్తేనే తలకొరివి పెడతానన్నాడు. శుక్రవారం ఉదయం పెద్ద మనుషులు అంత్యక్రియల ఖర్చుకు రెండు లక్షలు ఇప్పియడంతో ఆ పంచాయితీ కొలిక్కి వచ్చింది. ఆమె అంత్యక్రియలను నిర్వహించారు.

## రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ సర్కార్ : బీజేపీ ఎల్పీ నేత ఆరోపణ



**హైదరాబాద్,మే 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** వ్యవసాయం గురించి అవగాహన లేని ఉత్తమ్ కుమార్ రెడ్డిని సివిల్ సప్లై మంత్రిగా పెట్టి రైతుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని బీజేపీ ఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నానా రకాలుగా మోసం చేస్తోందని దుయ్యబట్టారు. 45 రోజులుగా పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షాలు, పిడుగు పాటుతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 40 కిలోల బస్తాకు 3 నుంచి 4 కిలోల చొప్పున తరుగు తీస్తున్నారని, దీని వెనుక మాఫియా నడుస్తుందని ఆరోపించారు. ఈ మాఫియాను నడిపిస్తున్నది ఎవరని ప్రశ్నించారు. ప్రభుత్వం 30 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని తప్పుడు లెక్కలు చెబుతోందని విమర్శించారు.కల్లాల్లోని ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సన్నవడ్లతో పాటు దొడ్డువడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా రూ.2 లక్షల రైతు రుణమాఫీ వెంటనే చేయాలని , రైతుల సమస్యలను పరిష్కరించే వరకు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చేదాకా బీజేపీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# రైతులను వెంటనే ఆదుకోవాలి

- ఐకెపి సెంటర్లను సందర్శించిన బిజెపి నాయకులు
- రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ కొట్లాడుతుంది
- అకాల వర్షంతో తడిసి పోతున్న వరి ధాన్యం
- వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి










**సంగెం, మే 17 (పీసిడబ్ల్యూ న్యూస్) :** అకాల వర్షాలతో ధాన్యం తడిసి నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకొని కొనుగోలు చేయాలని హుజురాబాద్ నియోజకవర్గం ప్రబారి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సంగెం మండలంలోని ఎల్గూర్ రంగంపేట గ్రామంలో తడిసిన వరి ధాన్యాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ పెసర్ విజయ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణలో రైతు రాజ్యం పోయిందని పదేళ్ల క్రితం ఉన్న రాజ్యం మళ్లీ వచ్చిందని రైతులు బాధపడుతున్నారని అన్నారు.వర్షాలు పడడం వల్ల ధాన్యం తడిగా మారి మొలకెత్తడం జరుగుతున్నందున త్వరగా కొనుగోళ్లు పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలని చెప్పారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. టార్పాలీన్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. రైతులు వారి కల్లాల నుండి తీసుకొచ్చిన ధాన్యం ఐకెపి సెంటర్లలో పోయడం జరిగింది కానీ ఇప్పటికీ ఐకెపి సెంటర్లను ప్రారంభించలేదు,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తడిసిన వడ్లను తీసుకుంటామని చెప్పి అలాగే రైతులకు 500 రూపాయల చొప్పున బోనస్ ఇస్తామని మోసం చేశారు కనీసం గవర్నమెంట్ ప్రకటించిన 2200? మద్దతు ధరకు కూడా తీసుకోవడం లేదు, తూకం వేసిన బస్తా నుంచి 4కిలోల నుండి 7 కిలోల వరకు కటింగ్ చేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికైనా మేలుకొని రైతులకు న్యాయం జరిగేటట్టు చేకూరాలని భారతీయ జనతా పార్టీ పరకాల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి డిమాండ్ చేస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బెజ్జంకి శేషాద్రి, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చంద్రమౌళి మండల ప్రధాన కార్యదర్శిలు , కీసర వీరయ్య, భూక్యా వెంకన్న,మాజీ మండల అధ్యక్షులు వద్దే దేవేందర్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు బెజ్జంకి కొమ్మాలు మహిళా మోర్చా అధ్యక్షురాలు సారమ్మ ,గీసుకొండ మండల అధ్యక్షులు జాన్ విక్రమ్, బూత్ అధ్యక్షులు గోనె ముకు ందం సదిరం దయాకర్,శ్యామ్, పస్తం రాజు, కాగితాల రమణా చారి, వీరన్న, రాంబాబు రజనీకాంత్ శక్తి కేంద్రా ఇన్చార్జి గుండేటి పవన్ సాయి బెజ్జంకి వీరస్వామి కాగితాల సాయికుమార్ పాల్గొన్నారు.



# బాలీవుడ్ నటుడితో మృణాల్ ఠాకుర్ ప్రేమాయణం.?

టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లో ప్రస్తుతం బిజీయెస్ట్ హీరోయిన్ అంటే వెంటనే గుర్తొచ్చేది స్టార్ హీరోయిన్ మృణాల్ ఠాకుర్. చిన్నతనంలోనే బుల్లి తెర ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి తనదైన నటనతో తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు సంపాదించింది. లవ్ సోనియా సినిమాతో ఎంట్రీ ఇచ్చి హృతిక్ రోషన్ సూపర్ 30 సినిమాలో హీరోయిన్‌గా మంచి గుర్తింపు సంపాదించింది. ఆ తర్వాత సీతా రామం, హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్, జెర్సీ వంటి చిత్రాలతో తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. అయితే ఈ భామ బాలీవుడ్ హీరోతో ప్రేమలో పడినట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. హిందీ నటుడు సిద్ధాంత్ చతుర్వేదితో మృణాల్ ఠాకుర్ ప్రేమాయణం కొనసాగిస్తున్నారని కొన్ని రోజులుగా రూమర్స్ హల్‌చల్ చేస్తున్నాయి.తాజాగా వీళ్లిద్దరు కలిసి ముంబయిలోని ఓ రెస్టారెంట్‌కి వెళ్లారు. అయితే రెస్టారెంట్ నుంచి బయటకు వచ్చిన అనంతరం మృణాల్ ఠాకుర్ సిద్ధాంత్‌కు హగ్ ఇవ్వడంతో పాటు చేతులు పట్టుకుని బయటకు నడుచుకుంటూ వచ్చింది. దీంతో వీళ్లిద్దరి మధ్య ఏమైనా ఉందా? అని మాట్లాడుకుంటున్నారు. మరోవైపు మృణాల్ ఠాకుర్ - సిద్ధాంత్ చతుర్వేది కలిసి సంజయ్ లీలా భన్సాలీ మూవీలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావడమే లేట్ అని బీ టౌన్ టాక్.అమెజాన్ ప్రైమ్‌లో వచ్చిన ఇన్‌సైడ్ ఎడ్జ్ వెబ్ సిరీస్‌తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు సిద్ధాంత్ చతుర్వేది. ఐపీఎల్ బెట్టింగ్ నేపథ్యంలో వచ్చిన ఈ వెబ్ సిరీస్ లాక్ డౌన్ సమయంలో బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ సిరీస్ అనంతరం గల్లీ బాయ్ సినిమాతో సినిమాలోకి ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత దీపికా పదుకొనేతో గెహ్రాయాన్, కత్రినా కైఫ్‌తో ఫోన్ బుత్ సినిమాలో నటించి మెప్పించాడు.

## కేన్స్‌లో శోభిత మెరుపులు.. అతియా శెట్టి డ్రెస్‌ను రిపీట్ చేసిన నటి



ఫ్రాన్స్‌లో 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా జరుగుతోంది. ఈ వేడుకల్లో బాలీవుడ్‌కు చెందిన పలువురు స్టార్స్ సందడి చేస్తున్నారు. ప్రత్యేకంగా డిజైన్ చేసిన డ్రెస్‌లను ధరించి రెడ్ కార్పెట్‌పై హొయలు పోతున్నారు. బాలీవుడ్ నుంచి కూడా పలువురు ప్రముఖులు ఈ కేన్స్‌లో సందడి చేస్తున్నారు. మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్ బచ్చన్, నటి ఊర్వశి రౌతేలా, శోభిత ధూళిపాళ, కియారా అద్వానీ, అదిరి రావు హైదరీతో పాటు పలువురు తారలు కేన్స్‌లో మెరిశారు.శోభిత తొలిసారి రెడ్ కార్పెట్ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్పుల్ కలర్ కోర్డెలియా జంప్‌సూట్‌లో సందడి చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. అయితే, శోభిత కేన్స్‌లో ధరించిన ఇలాంటి డ్రెస్సే.. గతంలో బాలీవుడ్ నటి అతియా శెట్టి ఓ ఫ్యాషన్ ఈవెంట్‌లో ధరించింది. గతేడాది మార్చిలో ముంబైలో జరిగిన లాక్మే ఫ్యాషన్ వీక్‌లో అతియా సేమ్ డ్రెస్‌లో ర్యాంప్ వాక్ చేసి షో టాపర్‌గా నిలిచారు. ఇప్పుడు సేమ్ డ్రెస్‌నే శోభిత ధరించడంతో నెటిజన్లు గతంలో అతియా ఫొటోను, ఇప్పటి శోభిత ఫొటోను మెర్జ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు.ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇక ఈ డ్రెస్‌ను ప్రముఖ డిజైనర్ నమ్రత జోషిపురా రూపొందించారు. ఆమె వెబ్‌సైట్ ప్రకారం ఈ డ్రెస్ ఖరీదు రూ.1.8 లక్షలుగా ఉంది.

# కేన్స్‌లో ఊర్వశి మెరుపులు.. కస్టమ్ మేడ్ డ్రెస్‌లో రెడ్ కార్పెట్‌పై సందడి



అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ఫ్రాన్స్‌లో జరిగే కేన్స్‌కు ప్రత్యేకత ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఎందరో సినీ తారలు ఈ కార్యక్రమంలో పాల్గొని రెడ్ కార్పెట్‌పై సందడి చేస్తుంటారు. ప్రస్తుతం 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా జరుగుతోంది. ఈ వేడుకల్లో బాలీవుడ్‌కు చెందిన పలువురు స్టార్స్ సందడి చేస్తున్నారు.ఇప్పటికే బాలీవుడ్ స్టార్, మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్ బచ్చన్ రెడ్ కార్పెట్‌పై క్యాట్ వాక్‌తో ఆకట్టుకోగా.. తాజాగా మరో నటి ఊర్వశి రౌతేలా సైతం సందడి చేసింది. కస్టమ్ మేడ్ గౌనులో హొయలు పోతూ అందరినీ ఆకట్టుకుంది. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఊర్వశి ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ ఏడాది కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ఐశ్వర్య తన కూతురు ఆరాధ్యతో కలిసి పాల్గొనింది. కియారా అద్వానీ, సోభితా దూళిపాళ, ఆదితి రావు హైదరీతో పాటు ఇతర బాలీవుడ్ నటీనటులు కేన్స్‌లో దర్శనమివ్వనున్నారు.



# డార్లింగ్స్.. వెయిట్ చేయండి.. ప్రభాస్ నుంచి సర్‌ప్రైజ్ న్యూస్

టాలీవుడ్‌తోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం కల్కి 2898 ఏడీ. సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని టాప్ బ్యానర్ వైజయంతీ మూవీస్ తెరకెక్కిస్తోంది. మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. పాపులర్ మ్యూజిక్ లేబుల్ సరిగమసౌత్‌తో మ్యూజికల్ జర్నీ షురూ చేస్తుందని మేకర్స్ ఓ ట్యూన్ షేర్ చేశారు. కాగా ప్రభాస్ తాజాగా పెట్టిన పోస్ట్ ఒకటి నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది.ఇవాళ ఉదయం పాన్ ఇండియా స్టార్ ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్ట్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. డార్లింగ్స్.. చివరగా.. చాలా ప్రత్యేకమైన వ్యక్తి మన జీవితంలోకి ప్రవేశించబోతున్నారు. వెయిట్ చేయండి.. అంటూ క్యాప్షన్ రాసి అభిమానులు, మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. ఇంతకీ ప్రభాస్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఏదైనా గుడ్ న్యూస్ చెప్పదలచుకున్నాడా ఏంటీ..? కొందరు నెటిజన్లు చర్చించుకుంటున్నారు.అయితే మరోవైపు ఇది కల్కి 2898 ఏడీకి సంబంధించిన అప్‌డేట్ అని.. మేకర్స్ అతి త్వరలోనే ఫస్ట్ సింగిల్‌ను లాంఛ్ చేయబోతున్నారని చర్చ నడుస్తోంది. విషయం ఏదైనా క్లారిటీ రావాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు ఆగాల్సిందే. ఇక ఆ సస్పెన్స్ అప్‌డేట్ ఏంటో పక్కన పెడితే అభిమానుల ఆనందానికి మాత్రం అవధులు లేకుండా పోయాయి.ఈ చిత్రంలో బాలీవుడ్ భామలు దీపికా పదుకొనే, దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ లెజెండరీ యాక్టర్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే లాంఛ్ చేసిన కల్కి 2898 ఏడీ టైటిల్, గ్లింప్స్ వీడియో, టీజర్ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతున్నాయి. ఈ చిత్రాన్ని జూన్ 27న విడుదల చేస్తున్నారు.



# సోషల్ మీడియాలో ట్రోల్ అవుతున్న రష్మిక మందన్న..

టాలీవుడ్ స్టార్ నటి, నేషనల్ క్రష్ రష్మిక మందన్న గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఛలో సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి గీతా గోవిందం, సీతారామం, పుష్ప, వారసుడు, యానిమల్ సినిమాలతో తక్కువ సమయంలోనే స్టార్ నటిగా ఎదిగింది. ప్రస్తుతం ఈ నటి పాన్ ఇండియా మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ పుష్ప2 సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాతో పాటు ధనుష్ కుబేరా సినిమాలో నటిస్తుంది.